కథ

# అడవి కాచిన వెన్నెల

రాధ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చే సిందని విన ేనే నవ్వుకుంది శశికళ.

''నేను రాధని కలిసి వస్తాను. రేపు ఇంటికి వచ్చేసరికి ఆలస్య మవుతుంది'' ఇంట్లో చెప్పి యలుదేరింది శశికళ.

రాధ, శశికళ కలిసి చద ుకున్నారు.

మొదటినుంచీ రాధ అందరి న్నా భిన్నంగా ఉండేది.

''నేను మీలా కాంపిటేటివ్ ప క్షలు రాసి, నెలకింత జీతాన్నిచ్చే, నాలుగ్గోడల ఎదుగూ బొదుగూ లేని ఫ్లాట్ల ద్యోగం చేయను'' అని వాదిస్తుండేది.

''మరేం చేస్తావ్?'' అని అడిగితే, టీ ేనవు తాననేది. అందరూ గొల్లుమనేవారు. ' కలేక బడిపంతులు' అని అందరూ రాధన ఏడిపి స్తూండేవారు.

''అది పాతకాలం మాటే. టీచర్ అంటే మామూలు ఉద్యోగం అనుకున్నారా! భావి పౌరులను తీర్చిదిద్దే ఉద్యోగం. చూడండి నేను పిల్లల మెదళ్లనెలా ప్రభావితం చేసి వాళ్ళు మీలాగా కాక ఆలోచన లున్న ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దుతానో '' అని సవాళ్లు చేసేది.

అనుకున్నట్టుగానే రాధ టీచర్ నింగ్ చేసింది. టీచర్ ఉద్యోగం సంపాదించిం

ఉద్యోగం ఏదో పల్లెటూరులో వచ్చి ి.

''నువ్వక్కడ ఉద్యోగాలు చేయలే పైగా అక్కడెక్కడో మూల కూర్చుంటే నీ పెళ్లి ఎలా అవుతుంది?'' బట్టలు సర్దుక టున్న రాధను అడిగింది శశికళ.

''అంటే పట్టణంలో కూర్చుని నన్ను పెళ్లి చేసుకుంటారా అని ఎదురుచూడమం వా? చూడవే, నా బ్రతుకు నా ఇష్టం. నేను ందరు చూపిన బాటలో గొర్రెలా తల ఆడిస్తూ యా ణించను. నా త్రోవ నేనే నిర్ణయిం కుం టాను'' అని శశికళ నోరు మూయించి ి.

అయితే వెళ్లిన సంవత్సరంలోగ రాధ మూటా ముల్లె సర్దుకుని వచ్చేయటం కళకు బాధ కలిగించినా, ప్రతి విషయంలో కన్నా అధికురాలిగా ఉండే రాధ మీద నేదో విజయం సాధించిన సంతృప్తి కూడా లిగిం చింది.

శశికళ వెళ్లేసరికి రాధ మంచం మీ పడు కుని 'గోరా' నవల చదువుతోంది.

''నువ్వన్నా చెప్పమ్మా ఏదైనా ఉ్యోగం చూసుకోమని'' శశికళను చూసి మూతి విరిచి చెప్పింది రాధ వాళ్లమ్మ. ఆమెకు రాధ టీచర్ అవటమే ఇష్టం లేదు.

''ఏమే ఏమైంది. ఉద్యోగం ఎందుకు వదిలే శావు?'' కాస్సేపు అవీ ఇవీ మాట్లాడిన తరు వాత అడిగింది శశికళ.

''ఉద్యోగం వ్యర్థం అనిపించింది''

''ఎందుకని?''

రాధ చెప్పసాగింది.

★ ★ ★

పల్లెటూరు చూడటం రాధకు అదే ప్రథమం. అక్కడ మనుషుల పలకరింపులు, వరుసలు అన్నీ కొత్తే. వీటన్నిటినీ మించి పల్లె వాతావరణం రాధను ఆకర్షించింది. ఊరిని ఆనుకుని ఉన్న పొలాలు, చెట్లు ఒక ఆకర్షణ అయితే, ఊరికి మరోవైపున్న అడవి మరో ఆక ర్షణ.

సమయం దొరికితే రాధ అడవిలో తిరిగేది. టీచర్ కావటంతో అందరూ గౌరవంగా చూసే వారు.

పట్నంలో టీచర్ అంటే డబ్బుల కోసం చదువు చెప్పే వ్యక్తి. కానీ ఇంకా ఈ పల్లెల్లో టీచర్ అంటే విజ్ఞానఖని అన్న అభిప్రాయం మారలేదు. టీచర్‌కి గౌరవం తగ్గలేదు. ఎప్పటి లాగే ఆరోజు కూడా అడవిలోకి వెళ్లింది రాధ.

హఠాత్తుగా పొదల్లోంచి ఓ వ్యక్తి దూక టంతో ఉలిక్కిపడి 'కెవ్వు'న అరచింది.

ఆ వ్యక్తి ఆగి చూశాడు.

తీరా చూస్తే అతను పదేళ్ల పిల్లవాడు!

కానీ స్కూల్లో వాణ్ని చూసిన జ్ఞాపకం రాలేదు రాధకు.

''నీ పేరేమిటి?'' తేరుకున్న తరువాత గద్దిం చింది.

వాడు అతి కష్టపడి తడబడుతూ చెప్పాడు ''చిన్న బిడ్డ''

''మీనాన్న పేరేంటి?'' వాడు చెప్పాడు.

అతను రాధకు తెలుసు. ''నువ్వు చదువు కోవా?''

వాడు రాధ వైపు బెదురుగా చూసి పారిపో యాడు.

మరుసటి రోజు రాధ చెంగయ్యను కలిసి చిన్నబిడ్డ సంగతి అడిగింది.

''వాడికి చదువెందుకమ్మా? అడవిలో పుట్టాడు. అడవిలాగే పెరుగుతాడు. వాడు గాలి, నీరు లాంటోడమ్మా''

''గాలి, నీరు కూడా ఇష్టం వచ్చినట్టు వీస్తే, పారితే లాభం లేదు చెంగయ్యా. వాటిని కూడా సరిగ్గా నియంత్రిస్తే అమిత మైన శక్తి వస్తుంది. ఉపయోగ పడుతుంది'' చెంగయ్యకు రాధ మాటలు ఎంతవరకూ అర్థమయ్యాయో తెలియదు కానీ తరువాత రోజు, చిన్నబిడ్డను తెచ్చి రాధకు అప్పగించి వెళ్లాడు.

రాధ హెడ్‌మాస్టరుకు 'చిన్నబిడ్డ' సంగతి చెప్పింది.

హెడ్‌మాస్టరు పెదవి విరిచాడు. ''వీడికి పదేళ్లు. ఒకటో తరగతిలో కూర్చోబెడతామా, మేకల మధ్య పులిని వదిలినట్టుంటుంది. పోనీ అయిదో తరగతిలో కూర్చోబెడతామా, గాడి దను గుర్రాలతో పరుగెట్టమన్నట్టుంటుంది.''

ఆయన పోలికలకు రాధ బాధపడింది. చిన్న బిడ్డ విన్నాడేమోనని వాడి వైపు చూసింది. వాడు గోరుతో హెడ్‌మాస్టర్ ముందున్న రిజిస్టర్ మీద ఏదో గీయటంలో నిమగ్నమై ఉన్నాడు.

''వీడి బాధ్యత నాది. ఒకటో తరగతిలో కూర్చోబెడదాం'' అంది రాధ బ్రతిమిలా డుతూ. హెడ్‌మాస్టర్‌కు రాధపై సదభిప్రాయం ఉంది. వచ్చిన రెండు, మూడు నెలల్లోనే అంద రినీ ఆకట్టుకుంది. అల్లరి పిల్లలు, మొద్దురాచి ప్పలు కూడా రాధ మాట వినటమే కాదు ఆమె మెప్పు పొందటం కోసం చదివి మార్కులు కూడా తెచ్చుకోవటం ఆరంభించారు.

అందుకే ''సరే'' అన్నాడు.

కానీ చిన్నబిడ్డ రాధకు అర్థం కాలేదు.

తరగతిలో ఒక మూల బుద్ధవిగ్రహంలా కద

లకుండా కూర్చుని కిటికీ లోంచి బయటకు చూస్తూండేవాడు.

నెలరోజులయినా 'అ, ఆ'లు రాలేదు.

ఓరోజు రాధ చిరాకుగా బోర్డు నిండా పెద్దగా 'అ,ఆ'లు రాసి, చాక్‌పీస్ చిన్నబిడ్డ చేతిలో పెట్టి దిద్దమంది.

వాడు చాక్‌పీస్ తీసు



కుని బోర్డు దగ్గరకు వెళ్లి, రాధ వారించేలోగా 'అ, ఆ'లను తుడిపేశాడు. ఆ తరువాత ఏకదీక్షతో బోర్డుమీద బొమ్మలు గీయటం ప్రారంభించాడు.

రాధ నోట మాట రాక నిలుచుండిపోయింది.

ఆమె కళ్లముందు బోర్డు మీద అడవి వెలిసింది. ఇంక జీవం పోసుకోవటం ఆలస్యం!

బోర్డు నిండగానే రాధ వైపు చూసి తల వంచుకుని మళ్లీ తన మామూలు స్థలంలో కూచున్నాడు.

రాధ ఆరోజు తరగతిలో అందరికీ అడవి పాఠం చెప్పి అడవి కథ చెప్పింది.

చిన్నబిడ్డను అందరి ముందు బాగా పొగిడింది.

వాడు తల వంచుకుని కూచున్నాడంతే.

మరుసటిరోజు ఆమె స్కూలుకి వచ్చేసరికి, క్లాసులో బీభత్సమైన దృశ్యం కనబడింది.

చిన్నబిడ్డ పెద్ద కర్ర పట్టుకుని బోర్డు దగ్గర నుంచున్నాడు రౌద్రం ఉట్టిపడుతూ.

మిగతా పిల్లలంతా క్లాసు బయట భయం భయంగా నుంచుని ఉన్నారు.

రాధని చూసి ముక్తకంఠంతో చెప్పారు. ''టీచర్ చిన్నబిడ్డ బోర్డు తుడవనివ్వటం లేదు''

రాధకు అర్థమయింది.

చిన్నబిడ్డ ఏ విషయం పట్టించుకోడు. కానీ తను సృష్టించినవాటిని మాత్రం ఎవ్వరినీ ముట్టుకోనివ్వడు.

ఆరోజు రాధ చిన్నబిడ్డను ఎంతో బ్రతిమలాడింది. కానీ బోర్డు మీద బొమ్మలను తుడవనివ్వలేదు.

చివరికి పేపరు, కాగితం ఇచ్చి ఆ బొమ్మలను పేపరు మీద గీయమంది. గీశాడు. అప్పుడు బోర్డు తుడవనిచ్చాడు.

సాయంత్రానికల్లా నోట్‌బుక్కు బొమ్మ

**కస్తూరి మురళీకృష్ణ**

లతో నింపేశాడు. మళ్లీ బోర్డు వైపు చూస్తుంటే రాధ మరో నోట్‌బుక్కు కొనిచ్చింది.

తెల్లారేసరికల్లా దాన్నిండా బొమ్మలు.

కుక్కలు, పిల్లులు, ఎలుకలు, బొద్దింకలు, ఇళ్లు, దుమ్ము, ధూళి, గుడి, పూజారి..ఇలా అతను చూసే ప్రతి వస్తువూ చిత్రంగా మారసాగింది.

అతను వేస్తున్న బొమ్మలు చూస్తున్నకొద్దీ రాధ హృదయం విచిత్రంగా స్పందించసాగింది. ఎటువంటి శిక్షణ లేకుండా ఈ పిల్లవాడు ఇన్ని బొమ్మలు గీస్తుంటే వాడికే శిక్షణ ఇప్పిస్తే.

ఆ ఆలోచన రావటంతోటే ఓ వారం రోజులు సెలవు పెట్టి పట్టణానికి వచ్చింది. ఇక్కడ ఉన్న ఆర్ట్ స్కూళ్ల ప్రిన్సిపాల్స్‌ను కలిసింది.

''మా స్కూల్లో చేరేందుకు కనీస విద్యార్హత లుండాలి. పైగా ప్రవేశ పరీక్ష ప్యాసవ్వాలి.''

రాధ అతను గీసిన బొమ్మలు చూపించింది.

''బొమ్మలు బాగున్నాయి. కానీ రూల్స్ ప్రకారం వెళ్లాలి. లేకుంటే మేనేజ్‌మెంట్‌కు సమాధానం ఇచ్చుకోవాలి'' రాధ చేసిన ఏ వాదనా వారిని కదిలించలేకపోయాయి.

చివరికి ధైర్యం చేసి పేరున్న చిత్రకారులను కలిసింది. వారంతా బొమ్మలు చూసి మెచ్చుకున్నారు.

ఒక చదువురాని పదేళ్ల పల్లెటూరి పిల్లవాడు గీశాడని తెలిసి మరింత ఆశ్చర్యపోయారు.

''నెమలి అడవిలో ఎవరూ చూడకుండా నృత్యం చేసేట్టు, ఎవరూ గుర్తించలేనంత ప్రతిభ ఈ పిల్లవాడిలో దాగుంది'' అన్నారు.

''అతడి ప్రతిభ వెలుగు చూసే మార్గం చూపించండి. ఈ మట్టిలోని మాణిక్యానికి సాన బట్టండి'' అభ్యర్థించింది రాధ.

వాళ్లంతా ఒకే మాట అన్నారు. ''అమ్మా, ఇవన్నీ ఆదిమానవుడు తన ఉనికిని తెలిపేందుకు నిత్యజీవితంలో చర్యలను గుహల్లో గీసినట్టు, ఒక అనాగరికుడి గీతలివి. ఇప్పుడు వీటికి విలువ లేదు. ఈ బొమ్మల్లో గూఢార్థాలుండాలి. మానవ జీవిత లోతులనీ గీతలు ప్రతిబింబించాలి. గాడిద, కుక్క, నక్క, పిల్లి..గోడ మీద కూడా ఎవ్వరూ పెట్టుకోవటం లేదిప్పుడు..''

రాధకు వాళ్లనెలా కన్విన్స్ చేయాల్లో అర్థం కాలేదు.

ఓ చిత్రకారుడు తను గీసిన బొమ్మ ఒకటి చూపించాడు. అన్నీ పిచ్చిగీతలు, మధ్య మధ్యలో రంగుల ముద్దలు. దాన్లో అందమే కనబడలేదు.

''ఇది ఆధునిక స్త్రీ అణచివేతకు అద్దంపట్టే బొమ్మ. ఇటువంటివి గీయాలి. చదువురానివాడికి ఇవన్నీ నేర్పటం కష్టం. కావాలంటే నీకు నేర్పుతా'' ఓ రకంగా నవ్వి అన్నాడా ఆర్టిస్టు.

జుగుప్సతో నాగరిక ప్రపంచాన్ని వదలి మళ్లీ పల్లెకి ప్రయాణమయింది రాధ. దార్లో చిత్రలేఖనానికి సంబంధించిన పుస్తకాలు కొనుక్కెళ్లింది.

కానీ అవేమీ ఆమెకు అర్థం కాలేదు. ఆమెకు అర్థమయింది ఒక్కటే..లలిత కళలు ఏవైనా శిక్షణ ఇస్తే వచ్చేవి కావు. ముందుగా వ్యక్తిలో భావస్పందన ఉండాలి.

శిక్షణ అనేది ఆ స్పందనకొక దిశను చూపేదే తప్ప మనిషిలో స్పందనను కలిగించటం శిక్షణకు సాధ్యంకాదు. పైగా కళకు వీళ్లు ప్రామాణికాలేర్పరచి, కొలబద్దలు నిర్మించటం ఉరుములు, మెరుపులకు క్రమశిక్షణ నేర్పటం లాంటిదే.

ఆమె మనసులో ఒక ప్రణాళిక ఏర్పడింది.

చిన్నబిడ్డను తీసుకుని కొన్ని ప్రదేశాలు తిరిగి అతడితో నోటుబుక్కులకొద్దీ బొమ్మలు గీయించి ప్రదర్శన ఏర్పాటుచేయాలి. అప్పుడు వీళ్లంతా చిన్నబిడ్డలోని గొప్పతనాన్ని గుర్తిస్తారు.

అయితే ఆమె మళ్లీ స్కూలుకు వెళ్లేసరికి చిన్నబిడ్డలో మార్పు స్పష్టంగా కనిపించింది.

అతను మట్టిముద్దలా ఒక మూల కూర్చుని దిక్కులు చూస్తున్నాడంతే.

''ఏమైంది?'' అడిగింది.

పక్కన పిల్లలు సమాధానం చెప్పారు. ''వాళ్ల నాన్న చేతుల మీద వాతలు పెట్టాడు.''

రాధ ఆవేశంగా వెళ్లి చెంగయ్యను కలిసింది.

''ఏం చెయ్యాలమ్మా, టీచర్ వచ్చి కొట్టమని చెప్పింది. ఇంకోసారి బొమ్మ వెయ్యకుండా చెయ్యమని చెప్పింది.''

''ఎందుకని?''

''గోడలనిండా, టేబుళ్లనిండా, నేలనిండా, ఎక్కడపడితే అక్కడ బొమ్మలు వేస్తున్నాడట. పైగా వాటిని ఎవరైనా తొక్కినా, తుడిపినా కొడుతున్నాడట.''

రాధకు విషయం అర్థమయింది.

''చెంగయ్యా, నేను అన్నీ చూసుకుంటాను. నువ్వు మాత్రం చిన్నబిడ్డని కొట్టకు.''

''ఏమోనమ్మా..ఇల్లంతా పాడుచేశాడు చూడు..''

రాధ అప్పుడు గమనించింది. ఇంట్లో కిటికీలు, తలుపు, గోడలు ఏవీ వదలలేదు. అన్నిటినిండా రకరకాల బొమ్మలు.


''చూశావా చెంగయ్యా, నీ బిడ్డ సామాన్యుడు కాడు. దేవుడు వాడికి గొప్ప శక్తినిచ్చాడు. అది అందరికీ రాదు, అర్థం కాదు. పైగా ఆ శక్తిని అణచాలని ప్రయత్నిస్తారు.''


''ఏమోనమ్మా. ఇంతకుముందు నాకు అన్నిపనుల్లో సహాయపడేవాడు. స్కూలుకు పంపుతున్నప్పటినించి ఇంట్లో పనీ చేయటం లేదు. అక్కడ ఏమీ నేర్చుకోవటం లేదు.''

చెంగయ్యకు నచ్చచెప్పి వచ్చింది రాధ.

మరుసటి రోజు చిన్నబిడ్డను పక్కకు పిలిచి సముదాయిస్తూ చెప్పింది.

''నీలో గొప్ప శక్తి వుంది. అది అందరికీ అర్థం కాదు. అర్థం కావాలంటే నువ్వు వాళ్ల భాషలో వాళ్లకర్థమయ్యేటట్టు చెప్పాలి. అది



చెప్పాలంటే నువ్వు చదవటం, రాయటం నేర్చుకోవాలి'' అని చెప్పి పెద్దగా 'అ, ఆ' లు రాసి దిద్దమని ఇచ్చింది.

ఆ రోజంతా చిన్నబిడ్డ బుద్ధిగా 'అ' 'ఆ'లు దిద్దటం చూసి సంతోషించింది. స కాలయిన తరువాత పలక తీసుకుని చూసి ఆశ్చర్యపోయింది.

తను రాసిన 'అ' బొకేగా మారి . 'ఆ' పెద్ద వృక్షమై, పక్షులతో కళకళ లాడ తోంది.

మరుసటి రోజు హెడ్‌మాస్టర్ రాధని పిలిచాడు.

''చిన్నబిడ్డని స్కూలు నుంచి తీ ద్దామని అనుకుంటున్నాము.''

''ఎందుకని?''

''అందరూ చదువుకుంటుంటే వీ డొక్కడు మాత్రం బొమ్మలు గీసుకుంటూ, హాయిగా ఆడుకుంటూ ఉంటే మిగతా పిల్లల కూడా చదువు పట్ల శ్రద్ధ చూపటం లేదు.''

''కానీ సర్..''

''చూడమ్మా, నీ ఆవేదన నాకు అర్థమయింది. మనం సామూహిక ప్రయోజనం గురించి ఆలోచించాలమ్మా. నువ్వు ఆరునెలల నుంచీ వాడికి ఏం నేర్పించగలిగావు?'' సూటిగా అడిగాడు హెడ్‌మాస్టర్.

మరుసటిరోజు చెంగయ్యకు చెప్పేసింది. ''ఇక వాడిని స్కూలుకు పంపించకు ఇంటికి పంపు సాయంత్రాలు.''

చెంగయ్య విషాదంగా తల ఊపాడు.

కానీ మరుసటి రోజు జరిగిన రాధ ఊహించలేకపోయింది.

చిన్నబిడ్డ బలవంతంగా స్కూలుకి చ్చాడు. వాడిని ఎవరూ ఆపలేకపోయారు.

అడ్డుపడ్డ ప్యూన్‌ని విసిరికొట్టాడు.

పిల్లవాడైనా వాడికి అంతులేని బల ఉంది. తిన్నగా రాధ ఉన్న తరగతిలోకి వెళ్ళి కూచుని బొమ్మలు గీసుకోసాగాడు రాధ ఇచ్చి నోట్‌బుక్కులో.

''వాడిని బయటకు పంపెయ్యి'' ఆజ్ఞాపించాడు హెడ్‌మాస్టర్.

రాధ చెప్పి చూసింది.

చిన్నబిడ్డకు అర్థం అయిందో, లేదో. వెర్రి నవ్వు నవ్వి రాధ బొమ్మా, హెడ్‌మాస్టర్ బొమ్మ గీశాడు. ఆయన బొమ్మకు రెండు కొమ్ములు పెట్టి గర్వంగా చూశాడు.

రాధకేం చేయాలో తోచలేదు.

ఎవరో కబురు పెట్టినట్టున్నారు. చెంగయ్య వచ్చాడు.

చెంగయ్య పిలిచినా కదలలేదు చిన్నబిడ్డ. చెంగయ్య బొమ్మ గీసి రాధకు చూపించి నవ్వాడు.

''చింతబరికతో బాదు. అప్పుడు కానీ కదలడు'' ఎవరో సలహా ఇచ్చారు.

చెంగయ్య చర్నాకోలా పట్టుకొచ్చి పిలిచాడు.

చిన్నబిడ్డ చెర్నాకోలా బొమ్మ గీసి చూపించాడు. ఆ తరువాత చెంగయ్య ఆవేశంతో చిన్నబిడ్డను చితకబాదాడు. ఎవరూ అడ్డుపడలేదు కూడా. రాధ గోలను ఎవరూ పట్టించుకోలేదు. ఆమెను వేరే గదిలోకి తీసుకెళ్ళారు. అయితే ఎన్ని దెబ్బలు కొట్టినా చిన్నబిడ్డ కిక్కురుమనలేదు. రాధ గది వదలి వెళ్తూంటే ఒక్కసారి జాలిగా చూశాడు అంతే.

ఆరోజే రాధ రాజీనామా ఉత్తరం హెడ్‌మాస్టర్ కందించింది.

''తొందరపడి నిర్ణయం తీసుకోకమ్మా. అసలిప్పుడు నువ్వు రాజీనామా చేయాల్సినంత ఏమైంది?''

''నేను టీచర్‌నవుదామనుకున్నది చదవటం, రాయటం మాత్రమే నేర్పేందుకు కాదు. వ్యక్తిలో నిక్షిప్తమై ఉన్న పరమాత్మ అంశను గుర్తించి వెలికి తీసి, వ్యక్తి జీవితానికో నిర్దిష్ట లక్ష్యాన్ని గమ్యాన్ని ఇవ్వాలని. అంతేకానీ నెలకో నాలుగువేలు సంపాదించే చదువు చెప్పాలని కాదు.'' అతనికి అర్థం కాలేదు.

అర్థమయ్యేట్టు చెప్పాలని రాధకూ లేదు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులంటేనే తెలియదు. గురుబ్రహ్మ అంటే ఏం తెలుస్తుంది!

సాయంత్రం చెంగయ్యను కలిసింది.

''ఈ పశువు కోసం మీరు వెళ్లాల్సిన అవసరం ఏముందమ్మా?''

''చిన్నబిడ్డ పశువు కాదు చెంగయ్యా. మిగతా మనుషులే పశువులు. వాడ్ని నువ్వు కొడుతూంటే వాడు తిరగబడి ఉంటే నువ్వు నిలబడగలిగేవాడివా? మెదడెదగని మనుషుల మధ్య మనసెరిగి పుట్టటమే వాడు చేసిన నేరం. అందుకే ఈ పశువుల మధ్య ఉండలేనని వెళ్లిపోతున్నాను.''

చెంగయ్య నమస్కారం చేశాడు.

రాధ చిన్నబిడ్డ కోసం చూసింది.

వాడు తన బొమ్మలు గీసిన నోటు బుక్కు లోంచి కాగితాలు చింపి గాడిదలకు తినిపిస్తున్నాడు. రాధ వైపు తల తిప్పి కూడా చూడలేదు. రాధ దగ్గరకు వెళ్తే అడవిలోకి పరుగెత్తాడు.

★ ★ ★

అంతా విని నిట్టూర్చింది శశికళ.

''ఏమో, అయినా నువ్వు ఓటమి అంగీకరించి, పారిపోయి రావటం నాకు నచ్చలేదు'' అంది శశికళ. ''నేను పారిపోయి రాలేదు. ఎప్పుడయితే నేను అనుకున్నట్టు ఉండలేనని అర్థమయిందో, ఎప్పుడయితే నేను చేస్తున్న పనిలో నాకు ఆనందం పోయిందో, అప్పుడే నేను అక్కడనుంచి వచ్చేశాను.''

''కానీ మీ చిన్నబిడ్డనలా వదలి రావటం...'' నవ్వింది రాధ. ''నావల్ల వాడికి మేలుకన్నా చెడే ఎక్కువ జరుగుతుందనిపించింది. హాయిగా స్వేచ్ఛగా పక్షిలా ఎగిరేవాడిని పాఠశాల అనే పంజరంలో బిగించాలని ప్రయత్నించాను.''

''ఏమో నీబాధ నాకర్థం కావటం లేదు. మరి ఇప్పుడేం చేస్తాం?''

''చూస్తాను. ఏ పని నాకు ఆనందం కలిగిస్తుందో ఆలోచించుకుని అది చేస్తాను.''

''అంతదాకా ఉట్టిగా కూర్చుంటావా?'' అరిచింది వాళ్లమ్మ.

''పుస్తకం చదువుతూ కూర్చుంటా'' అని ''నాకొకటి అనిపిస్తోంది. చిన్నబిడ్డ పుట్టిందే బొమ్మలు గీయటానికి. బొమ్మలు గీయకుండా వాడుండలేడు. కొన్ని రోజుల తరువాత వాడు అడవిలోని ఆకులన్నీ బొమ్మలతో నింపేస్తాడు. అణువణువూ బొమ్మల్తో నింపేస్తాడు. అడవిలో వెన్నెల కాస్తుంది. చూసేవారెవరూ లేకపోతే నష్టం ఎవరికి? వెన్నెల కోల్పోయేదేమీ లేదు'' పుస్తకం తెరచింది రాధ.

రాధని వదలి వస్తున్న శశికళకు అనిపించింది. చిన్నబిడ్డకూ రాధకూ పెద్ద తేడాలేదు. చిన్నబిడ్డ ఆ అరణ్యంలో వున్నాడు. రాధ ఈ అరణ్యంలో వుంది. అంతే. ఇద్దరి జీవితాలూ అడవి కాచిన వెన్నెలలే. ఇద్దరికీ అనుక్షణం సమాజంతో ఘర్షణ తప్పదు.

★

